# తొలి పలుకు

మిత్రప్రేరణముచే రచియింపఁబడిన యీ భక్తకుచేల (సుధామ) నాటకము బ్రహ్మ(బరం)పురమున కలెక్టరుగారగు మ-రా శ్రీ, భాస్కరరావు నాయడుగారి సమక్షమునను, ప్రఖ్యాత నగరగ్రామజానపదము లందును జమీందారుల విద్యాధిక - పత్రికాధిపతుల సమక్షమునను ఖేలన మొనర్పఁబడి వారియన్న నపూర్వప్రశంసావాక్యములం బడసి, పండిత పామరజనసమాదరణం బడసి పత్రికారాజములవలనఁ బ్రస్తుతింపఁబడినది.

భాగవతమున నతిసంక్షిప్తముగ వర్ణింపఁబడినకథను గైకొని కథాసరణికి విరుద్ధముగాక కాలదేశపాత్రౌచిత్యకార్యాదులకు భంగమాపాదింపని మనోహరకల్పనలతో కవి విస్తరించి యీ నాటకముగ రచించెను.

నారదునితో కుచేలుఁడు 'దినము గత కాలమున' యనుచు తనవృత్తిని సూచించినట్లు ప్రథమరంగమునుండి కడపటి సింహాసనరంగము ముగియువఱకును నొక్కదినములో—ప్రాతఃకాలమునుండి సాయంతనమువఱకు ప్రకృతికల్పితవిషయములు—కవికల్పనయంతయు—నభివర్ణితములగుట చదువరు లెఱుంగఁగలరు!

ప్రప్రథమముననె 'హరియె నాకు ప్రభుండు' యిత్యాదియున్నత భక్తితత్త్వబీజములనాటి కొన్నిసమయములందే—ద్వితీయరంగముననే—తనయునియాఁకలిబాధ కోర్వఁజాలక పలవరింపఁగ నారదుఁడు సూచించిన తెఱంగున 'దారపుత్రాద్యభిమానము సంపూర్ణముగ బాయకుండుట'యని చూపి, కవికుచేలునిపాత్రను ప్రతికాండమున నవవిధభక్తిసోపానముల నధిరోహింపఁజేసి, సర్వమును శ్రీకృష్ణమయముగ గాంచు తన్మయతాదాత్మ్యాదులఁ జిత్రించి, భక్తిజ్ఞానసోపానములచే ముక్తిదాయకమగుట వర్ణించియున్నాఁడు.

అన్న — అల్లాగా! నాయనా! కొంచెము మీమధ్య మాఘస్నానాలుచేసి గొంతురాసినది కాని—

వేదశాస్త్రాదులను - గో - విందరమ, వేదాంతము చదివినను - గోవిందా
జాహ్నవితోయముల - గో - స్నానము సలిపినను - గో
నిరతోపవాసముల - గో - నియతితో సలిపిన - గో
మౌనమున జపతపముల - గో - ముక్తి కల్గదు కాని - గో
శ్రీకృష్ణ హరి యనుచు - గో - భజియింపు డిలనిని - గో
కైవల్యప్రాప్తియును - గో - లేనాటి కలుగును - గో
యజ్ఞయాగాదులను - గో - అలరఫ సలిపినను - గో
తీర్థయాత్రాదులను - గో అలరగ సేవించినను - గో
భక్తియుండినగాని - గో - ముక్తి కల్గదు మీకు - గో
శ్రీకృష్ణ హరి యనుచు - గో - భజియింపు డిలనిని - గో

కౌశి — అదే! మూగనవ్వుగా, మధుర భాగవతులు వచ్చుచున్నారు!

[ప్రవేశము కుచేలుడు సుస్నాతుడై]

(అనుబంధము 3)

కుచే — [అందరకును నమస్కరించి - కృష్ణార్పణమస్తు అని స్మరించి - కనులుమూసి]

శ్లో॥ 'దేవః పాయాత్పయసి విమలే యామునే మజ్జతీనాం
యాచంతీనాం అనునయపదైర్వంచితాన్యంశుకాని,
లజ్జాలోలైః అలసవిలసైః ఉన్మిషద్భిః కటాక్షైః
గోపస్త్రీణాం నయనకుసుమైరర్చితః కేశవో నః!'

కౌశికా! నిన్న మనము భాగవతపఠనము నాపిన స్థలము నుండి మరల ప్రారంభింపుము!

కౌశి — (గ్రంథమును చూచి చదువును)

శ్లో॥ 'నాహం వసామి వైకుంఠే న యోగిహృదయే న రవౌ!
మద్భక్తా యత్ర గాయంతి తత్ర తిష్ఠామి నారద!'

నార —(స్వగ) భళి, కుచేలా! నీవే ధన్యుఁడవు! ఆహా! యిట్టిదృఢ
భక్తుల కావాసుదేవమూర్తి యేల కష్టపరంపరలఁ గూర్చుచుం
డెనో కదా! ఇఁక దైవము భక్తపరాధీనుఁడనుట యసత్యమా?

[ప్రవేశము। రాఘవుఁడు తూలుచు, వెంట వామాక్షి వారించుచు]

రాఘు.—

మ జనకా! చాల! సహింపఁజాల - యుదరస్థానంబునం [illegible]
మ్మన మత్యంత ము[illegible]తపంబగు చపలల్ [illegible]వ్యథిలం గూడనా
కనులా పచ్చగనయ్యె [illegible]
వన తప్పెన్ [illegible]! [illegible]! [illegible]వే! [illegible]!

[పాదములఁ బట్టుకొనిన కుమారుని కుచేలుఁ డూరడించుచుండెను, వామాక్షియును [illegible] నుఁ [illegible]]

వామా —కుమారా! రాఘవా! ఊరక సీతా[illegible] నిట్లు బాధించుట భావ్యమా!

రాఘు —జనకా! ఆకలి - సహింపఁజాల! [illegible] జాల!

వామా —కుమారా! యిపుడే [illegible] డుచున్నాఁడు! దైవమ మీనాడు కరుణించిన [illegible] డాలస్యము కాదు!

రాఘు —నోట - తడియూరుచున్నది—జనకా! సహింపఁజాల!

కుచే.—

చ అలసితి వెంతయో తనయ! అన్నము లేమి త్వదీయభ[illegible]
ద్యలకు [illegible] సంతసింతునో? [illegible] జనియించి [illegible]
ష్ఫలమున [illegible] బాల్యము [illegible] చాలఁగా
వలసిన నీదు దుర్విధి [illegible] మరంబున్!

వామా —అక్కటా! ఆకలిబాధనైన సైపనగుఁగాక, కన్నకుమారుఁ
డాకలిబాధచే కన్నులఁగాంచుట [illegible] చున్నను, విధిలేక,

రాఘు —అమ్మా! చింతింపకుము! మరణమన్న నిప్పు డంత భయంకరముగ లేదుసుమా! తల్లీ! నాకు బుద్ధివచ్చిన తొలుతటిదినము జ్ఞాపకమున్నదా! లోకబాంధవుండగు నామార్తాండు డస్తమించిన లోకమున నేమియుత్పాతము లుత్పతిల్లునో యని భీతిల్లితి! కాని. రాత్రి చూతుగదా! అసంఖ్యాకములైన నక్షత్రములును, శీతకిరణుండగు నాచంద్రుడును నుదయించి, పవలుకన్న రాత్రియే మేలనిపించవా! సూర్యరశ్మియే యిట్టి మనోహరదృశ్యమును మఱుగుపఱచినదిగ నీజీవితమెట్టి మనోహరదృశ్యముల మఱుగుపఱచుచున్నదో యెవ్వఁడెఱుఁగు?

నార —భళీ! కుమారా! సాధ్వీమణీ! అబాలునిమాటల వింటివికదా! 'జాతస్య మరణంధ్రువం' యనుట వినవా! అదియుగాక-

మ తరుణీ! బాలుఁ డెవండు? నీవెవరు? గోత్రజ్ఞ వంశ మీనుతుం
డరయన్ నీఁడు భవాంతరంబులనుతుల్యా ప్పుట్టి యెవ్వారికిన్?
మఱిపుట్టన్ చనుచున్నవాఁడో? యిది యుమాయామోహబాధంబు గో
వ్వారి కెవ్వారలు లేరు! ఆత్మ యొకఁడే ప్రాజ్ఞాపు సాధ్వీమణీ!

నాకింక శలవొసంగుము! నా నాడును నాడునిచట నేగవలసియున్నది! మఱల శీఘ్రకాలమున నేతును! నకును సుమ్ము నీడిపోవ కాల్లాడకున్నవి! పరాత్పరా!

సీ కలనైన రిత్తవాక్కులనైన శ్రీహరి!
యనుచు నీకీర్తన నాడువాఁడు!
అన్నంబు వసనంబు నమలమౌ శయనంబు
కాన్నకున్నను తృప్తిఁ గాంచువాఁడు!
ఆకసంబున నీదు నమలమంగళరూప
మును గాంచి యానంద మొనయువాఁడు!

ణారసమున ప్రకటింపవా? నిన్నెందును బాయనినిత్యాన పాయని—నిన్నే యధిగమించినజానకికి దురంత్యములగు దుర్భరదుఃఖకల్లోలముల చేకూర్చితివు, యాదే— మాతాపునందే--యాక్షణమునందే తద్దుఃఖనివారణ, తత్సంతాపోపశమన మార్గముల నీవే చూపవా! నాయందుమాత్ర మేల యిట్టి విషమపరీక్షఁ బూనితివి! వాసుదేవా! నేను నీయందు, నీవాము భాగమందు, నీవక్షస్థలమునుగా లేనని మా నామమాత్ర మిట్టి విషమపరీక్ష చేకూర్చితివి! నేను నీవక్షస్థలమునందుమాత్రము గాక, నీయందంతటను, నీవు నాయందును నుండము! కరాత్మరా! నిజగర్భసంజాతు లాకలిచే మాడుచున్నను నదివారి పురాకృతకర్మ యని సహించితి! ప్రస్తృతము మరణశయ్యపై నున్న నాకులశేఖరుఁడగు రాఘవుని 'నీ యిచ్చవచ్చినట్లు చావు పొమ్మ'ని యావల పారవైచితిని! కాని—యతిథులు—నాచే నారాధ్యులైన నిస్వరూపులగు నతిథు లాకలిచే మండి మడయుచుండుట కనులారచూచి యెట్లు సహింపఁగలను! కేశవా! నీవిట్లొనర్చిన ధర్మము నేఁడత్తి జగత్ప్రళయము కాదా! కానిమ్ము! ప్రియసీ! పొమ్ము! నేను నివార్థ ధాన్యపు మూట నుంచినతావునకు బొమ్ము, ఆసర్వేశ్వరధ్యానమున నందు వెదకుము! ఆధాన్య మగ్గైన నిడిగియుండవలయు! లేకున్న—ఆసర్వేశ్వరుఁడైన యతిథులపూజకై—యందు ప్రసాదించియుండవలయు! లేకున్న నేఁడు దైవమే లేఁడను కొనుము! పొమ్ము!

వామా—(పోయి చూచి—సంతసమున) లభించినది లభించినది! నాథా! అందఱిభోజనమునకును చాలినంత ధాన్యము లభించినది! నాథా! యిందు కొంత జావకాచి రాఘవునికంఠమున

('జనకా!' యనుధ్వని—వామాక్షి - రిచ్చవడిచూచును పూజా కుసుమముల చేతధరించిన రాఘువనికట్టుకొని నారదుఁడు మందహాసమున నిలచియుండును )

నార—'యాదృశీ భావనాయత్ర సిద్ధిర్భవతి తాదృశీ!' పరమభాగవత
వర్యులసంకల్పము లమోఘములు! (సమీపించును)

వామా—(స్వాగతస్వర) కుమారా!

రాఘు—జననీ! యిదేవచ్చితి (నమస్కరించును)

వామా—కుమారా! రాఘువా! (ఆలింగన మొనర్చుకొని) ఎట్లువచ్చి
తివి? ఎందుండి వచ్చితివి? ఎవ్వరికి కనికరించితినాయనా—?

రాఘు—అమ్మా! ఆ మహాఘనమున కన్నులుమూసితి ఎవ్వరో యొక
మహాత్ముఁడు శంఖచక్రగదాధరుండు, మందహాసాంచితవద
నుఁడై—నాయెదుట సాక్షాత్కరించెను ఈమహానిచంద్రుఁ
డొకహాసమున నిలిచియుండెను మేను నొప్పిమాయాస
ములేక ఆకలిబాధలేదు ... తెలిచి నాతుగడా ఆమహా
నియు దంతరా... అందు కుసుములుండగ
కోసుకొని ఈ... డను తెచ్చి నీజనకుఁడు
... తో ...చెను

వామా—నాయనా! ఎట్లువచ్చితివేమి? ప్రక్కన నిన్ను గర్భవాస
ము ... చినట్లయ్యె! ఆహా! ఆముచికుందవరదుని భక్త
త్రాణ ... తనేమగదా ... యె!

నాఁ.—సాధ్వీ! పాహియన్నవారి కామోక్షసామ్రాజ్యమునైన
నొసంగు నాస ... నిమిషమందు నొసంగుటనఁగ నెంత
ఇదియంతయు శ్రీకృష్ణలీల!

కుచే—రాఘువా! యిదే కుసుమముల నిట్లిమ్ము (రాఘువుఁ డొసంగ
పూజించి) కుమారా! ఏదీ యానందనందనుని మంగళగీత
మును పచింపుము!

సీ సహపాఠినై మున్ను శౌరితో సమముగా
సాందీపముని చెంత చదువలేదె?
'ఆత్మవత్సర్వభూతాని' నాఁ జగమెల్ల
హరిరూపమయముగా నరయవలదె?
అవని "పరోపకారార్థమిదంశరీ
రం" యనుటాత్మఁ దలంపవలదె?
ఆకలి యని వేడ్కి నవిసి వచ్చెడివారి
పాలించుటే ధర్మకథము కాదె?

గీ జగతి 'భూతానియన్న మిచ్ఛంతి' యనియు
ధర 'శరీరమాద్యంఖలు ధర్మసాధ
న'మ్మనియు నెంచి హరికూడ నొసఁగవలదె?
'గొలుక పడికె కుధనమంచు' నరయవల [illegible]?

కుచే — మునీంద్రా! అధర్మమును నిర్వర్తించుటకై యగదా నేను నీ యుంఛవృత్తి నాశ్రయించుట! అదియు నయాచితవ్రతము! కాని, ధనమున్నక [illegible] యితరుల [illegible]చించి, [illegible]చించి, స్వీయ తపఃఫలమును [illegible]!

వామా — నే [illegible] ధనమున్న [illegible] యాచింపుమంటినా? [illegible]పుమంటినిగా! [illegible] ధని — [illegible]పుత్రుని [illegible] మేష్టిజనకు [illegible] మీ [illegible] సర్వ [illegible] ప్రాణముల [illegible]ర్పదా?

కుచే — ఏమీ! ఏమీ! నానందనందనుని దర్శించుటకా! నాగోవిందుని దర్శించుటకా! భళి! భళి! నేఁడెట్టి సుదినము! తప్పక నేగెద! సంతోషమున నేగెద! భళి! ఎంత చల్లనిమాట వచించితివి! దేవీ — నాగోవిందుని, నా[illegible]పలికానిదర్శనము — భళి! రేపే వెడలెద!

